సాక్షి
విశాఖపట్నం
శుక్రవారం । 1 । డిసెంబర్ । 2023



18 ఆటోలపై కేసుల నమోదు

స్కూల్ ఆటోలపై రవాణా శాఖ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. గురువారం 18 ఆటోలపై కేసులు నమోదు చేశారు. 8లో



స్టాఫ్ నర్సు పోస్టులకు కౌన్సెలింగ్

స్టాఫ్ నర్సు పోస్టులకు ఎంపికైన వారికి గురువారం రెండో విడత కౌన్సెలింగ్ నిర్వహించారు. 8లో

ఎయిడ్స్ మహమ్మారికి కళ్లెం



మందు లేని మహమ్మారి ఎయిడ్స్ తగ్గుముఖం పట్టింది. ప్రాణాంతకమైన ఈ వ్యాధి వ్యాప్తి నిరోధానికి సర్కారు చేసిన ప్రయత్నం ఫలితమిచ్చింది. విశాఖ జిల్లాలో హెచ్ఐవీ జాడ తగ్గిపోతోంది. 8లో



నౌకల విన్యాసాలను వీక్షిస్తున్న సందర్శకులు





నేవీన్యాసాలు అదుర్స్





విశాఖ తీరంలో యుద్ధనౌకలు గర్జించాయి. గగన తలంలో విమానాలు రయ్యిన దూసుకెళ్లాయి. నింగీ నేలపై విన్యాసాలు వావ్ అనిపించాయి. ఈనెల 4న నేవీ డేని పురస్కరించుకొని గురువారం సాయంత్రం రిహార్సల్స్ ఆర్కే బీచ్ వేదికగా నిర్వహించారు. సైనికుల వీరోచిత పోరాటాలు ప్రదర్శించారు. సముద్రంలో ప్రమాదంలో చిక్కుకున్న వ్యక్తిని హెలికాప్టర్ ద్వారా రక్షించే విధానాన్ని కళ్లకు కట్టినట్టు చూపించారు. వాటర్ బాంబులు దాడి, సముద్రంలో ఆయిల్ రిగ్ పేల్చివేత, చేతక్ హెలికాప్టర్ విన్యాసాలు సందర్శకులను చూపు తిప్పుకోనివ్వలేదు. విద్యుత్ కాంతులతో యుద్ధనౌకల సందడి చేశాయి. విన్యాసాలను తిలకించేందుకు తీరానికి వందలాది మంది వీక్షకులు తరలివచ్చారు.









ఇక పర్యాటకం పరుగులే..

సహజ అందాలతో అలరారే విశాఖ పర్యాటకం కొత్త పుంతలు తొక్కేలా సరికొత్త ఆలోచనలతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోంది. ఈ ఏడాది విశాఖ వేదికగా నిర్వహించిన గ్లోబల్ ఇన్వెస్టర్స్ సమ్మిట్‌లో కీలక ఒప్పందాలు కుదుర్చుకుంది. ఇందుకు అవసరమైన భూములను ఆయా ప్రాజెక్టులకు అప్పగించేందుకు టూరిజం శాఖ కసరత్తు ప్రారంభించింది. ఆయా ప్రాజెక్టుల డీపీఆర్‌లకు అనుగుణంగా భూ కేటాయింపులు చేసేందుకు ప్రణాళికలు సిద్ధం చేసింది. ఈ తరుణంలో దశాబ్దాలుగా రెవెన్యూ పరిధిలో ఉన్న పర్యాటక భూముల బదలాయింపునకు మార్గం సుగమమవుతోంది.

- పర్యాటక శాఖకు భూ బదలాయింపునకు ప్రణాళికలు
- రెవెన్యూ పరిధిలోని 22 ప్రాంతాల్లో 242.59 ఎకరాలు
- మరో 9 ప్రాంతాల్లో 281.7 ఎకరాలు గుర్తింపు
- జీఐఎస్‌లో ఒప్పందాలు చేసుకున్న సంస్థలకు భూ కేటాయింపునకు అవకాశం

సాక్షి, విశాఖపట్నం : ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్‌రెడ్డి ఆలోచనలకు అనుగుణంగా జిల్లాలో ఉన్న అపార అవకాశాలను మెరుగుపరుచుకొని పర్యాటక ప్రాంతాల అభివృద్ధి పనులకు రూపకల్పన జరుగుతోంది. విశాఖ జిల్లానూ పర్యాటక ఖిల్లాగా మార్చే దిశగా టూరిజం ప్రాజెక్టులకు కసరత్తు చేస్తున్నారు. మార్చి 3, 4 తేదీల్లో విశాఖలో నిర్వహించిన పెట్టుబడుల సదస్సులో జరిగిన పర్యాటక ఒప్పందాల్లో సింహభాగం ఇన్వెస్టర్లు విశాఖతో పాటు ఉత్తరాంధ్ర జిల్లాలను ఎంపిక చేసుకున్నారు. జిల్లాలో పర్యాటక అవకాశాలు పుష్కలంగా ఉన్న ప్రతి ప్రాంతంలోనూ ప్రాజెక్టులు ఏర్పాటు చేసేందుకు వివిధ సంస్థలు ముందుకొచ్చాయి. జీఐఎస్‌లో పర్యాటక రంగానికి సంబంధించి రూ.8,806 కోట్లతో 64 ప్రాజెక్టులు ఉత్తరాంధ్రకు రాబోతున్నాయి. దీనికి సంబంధించిన ఒప్పందాలు కుదుర్చుకోవడమే కాకుండా పలు ప్రాజెక్టులకు పునాది రాయి కూడా పడింది. భీమిలి మండలం అన్నవరంలో ఒబెరాయ్ సంస్థ ప్రాజెక్టు పనులు మొదలయ్యాయి. ఇదే విధంగా.. మిగిలిన ప్రాజెక్టులు కూడా పట్టాలెక్కుతున్నాయి.



పర్యాటక భూములు

రోవర్ సర్వే పూర్తి

భూముల బదలాయింపు పూర్తయిన తర్వాత పర్యాటక భూముల సరిహద్దులను గుర్తించేందుకు సర్వే నిర్వహించనున్నారు. దీనిపై కలెక్టర్ డా.మల్లికార్జున ఆదేశాల మేరకు విశాఖపట్నం, భీమిలి ఆర్డీవోలు హుస్సేన్‌సాహెబ్, భాస్కర్‌రెడ్డితో టూరిజం రీజనల్ డైరెక్టర్ శ్రీనివాస్ పాణి భేటీ అయ్యారు. సరిహద్దులు గుర్తించేందుకు గ్రామీణ ప్రాంతాల్లో రోవర్ సర్వే పూర్తి చేశారు. నగర పరిధిలో డ్రోన్లకు అనుమతుల కోసం తూర్పు నౌకాదళం దృష్టికి తీసుకెళ్లారు. త్వరలోనే విశాఖ పరిధిలోనూ సర్వే పూర్తి చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారు.

తుది దశకు భూ బదలాయింపు ప్రక్రియ

దశాబ్దాలుగా పర్యాటక శాఖకు కేటాయించిన భూములు ఇంకా ఆ శాఖ ఆధీనంలోకి రాలేదు. ఈ భూముల్లో ఎక్కువ భాగం రెవెన్యూ పరిధిలోనే ఉండిపోయాయి. వీటి బదలాయింపు ప్రక్రియ గురించి ఏ ప్రభుత్వమూ ఆలోచించలేదు. టూరిజం అధికారులు ఎన్నోసార్లు గత ప్రభుత్వానికి నివేదించినా బుట్టదాఖలు చేశారే తప్ప పట్టించుకోలేదు. ఈ అంశాన్ని టూరిజం శాఖ ఉన్నతాధికారులు ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. దీనికి సంబంధించిన పూర్తి వివరాలు తెలుసుకున్న ముఖ్యమంత్రి పర్యాటక శాఖ భూములు.. వారి ఆధీనంలోనే ఉండేలా చేస్తే.. భవిష్యత్తులో కొత్త టూరిజం ప్రాజెక్టులకు కేటాయింపులకు మార్గం సుగమమవుతుందని భావించారు. ఈ వ్యవహారంపై త్వరితగతిన నిర్ణయం తీసుకోవాలని చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డికి ఆదేశించారు. దీనిపై ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి, టూరిజం చీఫ్ సెక్రటరీ, ఇతర ముఖ్య అధికారులతో కలిసి నెలలో రెండు రోజుల పాటు ఎలినేషన్‌కు సంబంధించిన ప్రక్రియపై సమీక్షలు నిర్వహించారు. బదలాయింపునకు సంబంధించిన ప్రక్రియ పూర్తి చేయాలని ప్రతి జిల్లా కలెక్టర్‌కు ఆదేశాలు జారీ చేశారు. దీంతో భూముల బదలాయింపు అంశం తుదిదశకు చేరుకుంది. త్వరలోనే పర్యాటక శాఖకు సొంత భూములు లభించే అవకాశం కలగనుంది. రెవెన్యూ పరిధిలోని 22 పార్సిళ్లలో ఉన్న 242.59 ఎకరాలకు సంబంధించిన ఫైల్ సీసీఎల్ఏ పరిధిలో ఉంది.

కొత్త భూములు కూడా బదలాయించేలా...

గతంలో కేటాయించిన భూముల్లో ఎక్కువ మొత్తం భూములు ఇంకా బదలాయింపునకు నోచుకోలేదు. వీటితో పాటు జీఐఎస్-2023లో ఎంవోయూల్లో వచ్చిన ప్రాజెక్టులకు అవసరమైన భూములను కూడా కేటాయించేందుకు ఏర్పాట్లు జరుగుతున్నాయి. ఆయా ప్రాజెక్టుల అవసరాలకు తగినట్లుగా మొత్తం 9 పార్సిళ్లలో 281.7 ఎకరాలు గుర్తించారు. వాటి బదలాయింపు ఫైల్ కూడా చకచకా సాగుతోంది. వీటిని త్వరగా క్లియర్ చేయాలంటూ కలెక్టర్లు ఆదేశాలు జారీ చేయనున్నారు. భూ బదలాయింపు ప్రక్రియ పూర్తయ్యేలోపు.. ఎంవోయూలు చేసుకున్న పెట్టుబడిదారుల నుంచి కూడా ఫైల్స్ కదిలేలా చేస్తున్నారు. ఏర్పాటు చేయనున్న ప్రాజెక్టుకు సంబంధించిన డీపీఆర్‌తో పాటు ప్రాజెక్టు మేనేజ్‌మెంట్ యూనిట్(పీఎంయూ) కూడా అందించాలంటూ ఎంవోయూలు చేసుకున్న సంస్థలకు పర్యాటక శాఖ ఉన్నతాధికారులు మార్గదర్శకాలు జారీ చేశారు. ఈ డీపీఆర్, పీఎంయూలు అందితే.. మరోవైపు బదలాయింపు ప్రక్రియ పూర్తయితే.. ఏ ప్రాజెక్టుకు ఏ ల్యాండ్ అవసరమవుతుందనే దానిపై నిర్ణయించి.. ఆయా సంస్థలకు కేటాయింపులు చేపట్టే ప్రక్రియని ప్రారంభించనున్నారు.

సీసీఎల్ఏ పరిధిలో ఉన్న బదలాయింపు భూములు

పార్సిళ్లు	మొత్తం విస్తీర్ణం (ఎకరాల్లో)
రుషికొండ	79.06
ఎండాడ	50.77
చినవాల్తేరు	0.23
యారాడ	5.00
కాపులుప్పాడ	64.33
నేరెళ్లవలస	16.15
వాల్తేరు	1.26
కుమ్మరిపాలెం	6.20
చేపలుప్పాడ	2.44
దబ్బంద	7.15
మధురవాడ	10.00
మొత్తం	242.59

కొత్తగా భూ బదలాయింపునకు గుర్తించిన భూములు

పార్సిళ్లు	మొత్తం విస్తీర్ణం (ఎకరాల్లో)
కాపులుప్పాడ	83.70
వాల్తేరు	3.00
మధురవాడ	15.00
తొట్లకొండ	23.00
మూలకుద్దు	157
మొత్తం	281.7

పకడ్బందీగా ఓటర్ల జాబితా

కలెక్టర్ మల్లికార్జున

మహారాణిపేట : తప్పులు లేని ఓటరు జాబితాను రూపొందించాలని కలెక్టర్ మల్లికార్జున ఆదేశించారు. గురువారం ఆయన కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుంచి జిల్లాలోని ఈఆర్వోలు, ఏఈఆర్వోలు, బీఎల్వోలతో సమీక్ష నిర్వహించారు. ఓటరు జాబితా రూపకల్పన, చేరికలు, తొలగింపు, ఎన్నికల జాబితా స్వచ్ఛీకరణ, యువ ఓటర్ల నమోదు, జెండర్ రేషియో, ట్రాన్స్‌జెండర్స్, నిరాశ్రయ ప్రజలను ఓటర్లగా నమోదు, ఎన్నికల ఫిర్యాదులు తదితర అంశాలపై సమీక్షించారు. ఓటరు జాబితా రూపకల్పనలో ఎలాంటి పొరపాట్లు ఉత్పన్నం కాకుండా రూపొందించాలన్నారు. 18 ఏళ్లు పూర్తి చేసుకున్న వారికి ఓటు హక్కు కల్పించాలని సూచించారు. ఎన్నికల సిబ్బంది బాధ్యతతో పని చేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో డీఆర్వో కె.మోహన్ కుమార్, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

Crafts Council Of Andhra Pradesh
Vasantham 2023
Visakhapatnam
An exhibition & sale of crafts & textiles
10am to 8pm,
1st & 2nd December
Hotel Green Park,
Visakhapatnam.

అర్హత ఉంటే ఉద్యోగం

- 70 కంపెనీలు 7 వేల మందికి ఉపాధే ధ్యేయంగా నేడు, రేపు జాబ్‌మేళా
- వైఎస్సార్‌సీపీ పశ్చిమ సమన్వయకర్త ఆనంద్ ఆధ్వర్యంలో నిర్వహణ



మాట్లాడుతున్న ఆడారి ఆనంద్‌కుమార్

మల్కాపురం : పారిశ్రామికవాడ నిరుద్యోగులకు శుభవార్త. ఏపీ సూక్ష్మ చిన్న మధ్య తరహా ఎంటర్‌ప్రైజెస్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ చైర్మన్, వైఎస్సార్ సీపీ పశ్చిమ నియోజకవర్గ సమన్వయకర్త ఆడారి ఆనంద్ కుమార్ ఆధ్వర్యంలో శుక్ర,శనివారాల్లో మెగా జాబ్‌మేళా నిర్వహించనున్నారు. అర్హత ఉంటే చాలు ఐటీ, ఫార్మా, ఎలక్ట్రానిక్ తదితర రంగాల్లో సుమారు 7వేల ఉద్యోగాలను ఒకే వేదికపై కల్పించనున్నారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పించాలన్న ఉద్దేశంతో ఆడారి ఆనంద్‌కుమార్ ఈ గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. మెగా జాబ్ ఫేర్‌ను పురస్కరించుకుని 59వ వార్డు జింక్ ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా గల అండాలమ్మ కళాశాల వద్ద గురువారం ఆడారి ఆనంద్‌కుమార్ మీడియాతో మాట్లాడారు. ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి స్ఫూర్తితో యువతకు ఉపాధి కల్పించాలనే ఆలోచనతో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామన్నారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాల్లో భాగంగా ఆయా ప్రాంతాల్లో నిరుద్యోగులు ఉపాధి లేక ఇబ్బందులు పడుతున్న విషయాన్ని గమనించామన్నారు. నియోజకవర్గంలో ఎక్కువ పరిశ్రమలున్నాయని, అయితే స్థానికులకు అక్కడ ఉపాధి లభించడం లేదన్న విషయాన్ని నిరుద్యోగులు తన దృష్టికి తీసుకొచ్చారన్నారు. ఈ విషయంపై నాలుగు నెలల నుంచి పార్టీ రాష్ట్ర సలహాదారుడు మిలీనియం శ్రీధర్‌రెడ్డితో చర్చించి ఇక్కడ పరిశ్రమల్లో స్థానికులకు ఉపాధి కల్పించేలా మెగా జాబ్‌మేళాకు శ్రీకారం చుట్టామన్నారు. గోపాలపట్నం లేదా పారిశ్రామికవాడలో మరోమారు జాబ్‌మేళా నిర్వహిస్తామన్నారు. మిలీనియం శ్రీధర్‌రెడ్డి మాట్లాడుతూ ఈ మెగా జాబ్‌మేళాలో 70 కంపెనీలు పాల్గొంటున్నాయన్నారు. సుమారు 7 వేల మందికి ఉపాధి లభించడం ఖాయమన్నారు. వివరాలకు 9000818467, 9000938467 నంబర్లలో సంప్రదించాలన్నారు. 59వ వార్డు జింక్ ఆంజనేయస్వామి ఆలయం ఎదురుగా గల అండాలమ్మ కళాశాలలో శుక్ర, శనివారాల్లో జాబ్‌మేళా ఉంటుందన్నారు. సమావేశంలో డిప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్, ట్రేడ్ యూనియన్ జిల్లా అధ్యక్షుడు కలిదిండి బద్రీనాథ్, కోఆప్షన్ సభ్యుడు బెహరా భాస్కరరావు, మాజీ ఎమ్మెల్యే ఎస్ఏ రెహ్మాన్, పారిశ్రామిక ప్రాంత ట్రేడ్ యూనియన్ అధ్యక్షుడు పుర్రె సురేష్ యాదవ్, కార్పొరేటర్లు పీవీ సురేష్, గుండపు నాగేశ్వరరావు, బల్లా లక్ష్మణరావు పాల్గొన్నారు.

NAREDCO
(NATIONAL REAL ESTATE DEVELOPMENT COUNCIL)
NAREDCO స్థిరాస్థుల అతిపెద్ద ప్రదర్శన
TITLE SPONSOR knest ALUMINIUM FORMWORK
SBI HOME LOANS
నేడే ప్రారంభం!
గంట గంటకు లక్కీ డ్రా బహుమతులు
బంపర్ ప్రైజ్
BIGGEST PROPERTY EXPO 2023
DEC 01 02 03
ప్రత్యేక డిస్కౌంట్
అపార్టుమెంట్లు ప్లాట్లు విల్లాలు ఫామ్‌లాండ్‌లు
బ్యాంకులు ఇంటీరియర్లు & బిల్డింగ్ మెటీరియల్
హృదయపూర్వక స్వాగతం!
శ్రీ వై.వి. సుబ్బారెడ్డి గారు
శ్రీ గుడివాడ అమర్‌నాథ్ గారు
శ్రీ ఎం.వి.వి సత్యనారాయణ గారు
M.P., విశాఖపట్నం
శ్రీ ముత్తంశెట్టి శ్రీనివాసరావు గారు
ఉ. గం 10 నుండి రాత్రి 9 గం ల వరకు వైజాగ్ కన్వెన్షన్, క్రికెట్ స్టేడియం ప్రక్కన, మధురవాడ



TANISHQ
TATA ఉత్పాదన
షోరూమ్ ప్రారంభం
1 డిసెంబరు 2023
మీకు సంతోషకరమైన షాపింగ్ అనుభవం కల్పించే వి ఐ పి రోడ్, వైజాగ్‌లో పెద్ద మరియు అత్యుత్తమ తనిష్క్ షోరూమ్‌కి మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము.
రండి, విస్తృత రేంజ్ బంగారు, డైమండ్ మరియు వివాహ ఆభరణాల్లో మీకు నచ్చింది ఎంచుకోండి.
ఉచిత బంగారు నాణెం*
ప్రతి జ్యువెలరీ కొనుగోలుపై
1 నుంచి 3 డిసెంబరు 2023 వరకు
ఆంధ్ర ప్రదేశ్లోని అతిపెద్ద తనిష్క్ షోరూమ్
To locate your nearest store and know more on 6366920017. Buy online at tanishq.co.in or Download our App *Conditions apply. For T&C visit our website.
షోరూమ్: 9-13-45/2/9/3, వి ఐ పి రోడ్, వైజాగ్. ఫోన్: 08912592122/123, 9281104988

స్టాఫ్ నర్సు పోస్టులకు కౌన్సెలింగ్

మహారాణిపేట: స్టాఫ్ నర్సు పోస్టులకు ఎంపికైన వారికి గురువారం రెండో విడత కౌన్సిలింగ్ నిర్వహించారు. మొత్తం 86 పోస్టులకు అభ్యర్థులను ఎంపిక చేశారు. తొలి విడత నవంబర్ 7న కౌన్సెలింగ్ నిర్వహించి పోస్టింగ్ ఇచ్చారు. విజయనగరం మెడికల్ కాలేజీలో 80 పోస్టులు, వైద్య విధాన పరిషత్‌లో ఆరు పోస్టులకు ఎంపిక చేశారు. 52 పోస్టులు భర్తీ చేశారు. రెండో విడతలో 34 పోస్టుల కోసం అభ్యర్థులను పిలిచారు. రెండు పోస్టులకు అర్హత గల అభ్యర్థులు లేరు. రెండు పోస్టులకు అభ్యర్థులు హాజరు కాలేదు. ఐదుగురు అభ్యర్థులు పోస్టుల భర్తీలో ఆన్‌విల్లింగ్ చూపించారని వైద్య ఆరోగ్యశాఖ రీజనల్ డైరెక్టర్ డాక్టర్ బి.సుజాత తెలిపారు. ఇందులో రెండు పోస్టులు మన్యం జిల్లా పీహెచ్‌సీల్లో భర్తీ చేశామన్నారు. 21 మందిని విజయనగరంలో ప్రభుత్వ మెడికల్ కాలేజీ కోసం భర్తీ చేశామన్నారు. మిగిలిన పోస్టులు త్వరలో భర్తీ చేస్తామన్నారు. దీనిపై క్లారిఫికేషన్ కోసం ప్రభుత్వానికి లేఖ రాస్తున్నామని ఆర్‌డీ సుజాత తెలిపారు.

ఓపెన్ స్కూల్ పరీక్ష ఫీజు గడువు ఈనెల 31

దొండపర్తి: ఓపెన్ స్కూల్‌లో పదో తరగతి, ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్షలు ఒకసారి ఫెయిలైన విద్యార్థులు పరీక్షా ఫీజును ఎటువంటి అపరాధ రుసుము లేకుండా డిసెంబర్ 31వ తేదీలోగా చెల్లించాలని డీఈవో చంద్రకళ ఒక ప్రకటనలో తెలిపారు. పదో తరగతి వారు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ.100, ఇంటర్మీడియట్ విద్యార్థులు ఒక్కో సబ్జెక్ట్‌కు రూ.150, ప్రాక్టికల్ ఒక్కో దానికి రూ.100 చొప్పున చెల్లించాలని సూచించారు. ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులుకాని విద్యార్థులు ఉత్తీర్ణత పొందిన థియరీ సబ్జెక్ట్ ఇంప్రూవ్‌మెంట్(ఈ సదుపాయం ఐదేళ్ల కాలంలో ఒక్కసారి మాత్రమే వినియోగించుకొనే అవకాశం) కోసం రూ.250, ప్రాక్టికల్‌కు రూ.100 ఫీజు చెల్లించాలని వెల్లడించారు. ఈ ఫీజులను ఏపీటీ ఆన్‌లైన్ సర్వీస్ సెంటర్‌లో లేదా గేట్‌వే పేమెంట్ ద్వారా చెల్లించాలని చెప్పారు. ఇతర వివరాలకు www.apopenschool.ap.gov.in వెబ్‌సైట్ సందర్శించాలని తెలిపారు.

రేపు డయల్ యువర్ సీపీ

దొండపర్తి: డయల్ యువర్ సీపీ కార్యక్రమాన్ని ఈ నెల 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ ఎ.రవిశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ప్రతి నెలా 1, 15 తేదీల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తుండగా.. శుక్రవారం ముఖ్యమైన కార్యక్రమాలు ఉండడంతో 2వ తేదీన నిర్వహిస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే నెల నుంచి యథావిధిగా ప్రతి నెల 1, 15 తేదీల్లో ఉదయం 11 నుంచి 12 గంటల వరకు ఈ కార్యక్రమం ఉంటుందని వివరించారు. అలాగే మధ్యాహ్నం 12 నుంచి 12.30 వరకు వృద్ధుల సమస్యలపై ఫిర్యాదుల కోసం కేటాయించినట్లు చెప్పారు. ఫిర్యాదుదారులు 0891-2523408 నంబరుకు కాల్ చేసి నేరుగా సమస్యలు తెలపవచ్చన్నారు. అలాగే సీపీ వాట్సాప్ నెంబర్ 9493336633కు ఫొటోలు, వీడియోలతో కూడిన ఫిర్యాదులు చేయవచ్చన్నారు.

ఎయిడ్స్ మహమ్మారికి కళ్లెం

- జిల్లాలో తగ్గుముఖం
- ప్రస్తుతంలో జిల్లాలో 9,679 మంది ఎయిడ్స్ రోగులు
- వీరికి ఉచితంగా మందులు, వైద్యం
- నేడు ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవం

మందు లేని మహమ్మారి ఎయిడ్స్ తగ్గుముఖం పట్టింది. ప్రాణాంతకమైన ఈ వ్యాధి వ్యాప్తి నిరోధానికి సర్కారు చేసిన ప్రయత్నం ఫలితమిచ్చింది. విశాఖ జిల్లాలో హెచ్ఐవీ జాడ తగ్గుతోంది. మరోవైపు, ఎయిడ్స్ బాధితులకు ప్రభుత్వం అన్ని విధాలుగా అండగా ఉంటోంది. నేడు ప్రపంచ ఎయిడ్స్ నివారణ దినం సందర్భంగా ప్రత్యేక కథనం. – మహారాణిపేట



మాట్లాడుతున్న డీఎంహెచ్‌వో జగదీశ్వరరావు, చిత్రంలో జిల్లా ఎయిడ్స్ నివారణ అధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులకు జిల్లాలో అద్భుతమైన వైద్య సేవలు అందుతున్నాయి. మందులు,ఇతర సదుపాయాలు కూడా ఉచితంగా అందుతున్నాయి. ఈ ఏడాది 'సంఘాలను నడిపించనివ్వండి' అనే నినాదాన్ని ప్రకటించారు. విశాఖలో 9,679 మంది వరకు ఎయిడ్స్ వ్యాధిగ్రస్తులున్నారని జిల్లా ఎయిడ్స్ నియంత్రణాధికారి డాక్టర్ పూర్ణేంద్రబాబు తెలిపారు. లైంగిక సంబంధాల ద్వారా వ్యాధి సోకిన వారు 91 శాతం మంది ఉన్నారు. ఇప్పుడు వ్యాధిగ్రస్తుల్లో 90 శాతం మంది 15–49 ఏళ్లలోపు వారు ఉన్నారు. జిల్లా ఎయిడ్స్ నియంత్రణ, నివారణ సంస్థ ఆధారంగా 2016 నుంచి 2023 వరకు 0.01 శాతం తగ్గుముఖంగా ఉంది. గతంలో పోల్చిచూస్తే ఎయిడ్స్ వ్యాధి గణనీయంగా తగ్గుతోంది. గర్భిణుల్లో హెచ్ఐవీ సోకిన వారు 2014లో 0.20 శాతం ఉండగా తర్వాత తొమ్మిదేళ్లలో అంటే 2023 నాటికి 0.04 శాతానికి తగ్గింది. ఉమ్మడి విశాఖ జిల్లాలో 3,667 మంది పింఛను పొందుతున్నారు. ఇందులో విశాఖ జిల్లాలో 1,655 మంది, అనకాపల్లిలో 1,933 మంది, ఏఎస్ఆర్ జిల్లాలో 79 మంది ఉన్నారు. క్రమపద్ధతిలో మందులు వాడుతున్న వారికి ప్రభుత్వం పింఛను మంజూరు చేస్తోంది.

2013 నుంచి 2023 వరకు 45,802 మంది గర్భిణులకు హెచ్ఐవీ పరీక్షలు చేశారు. ఇందులో 31 మందికి పాజిటివ్‌తో ప్రసవించారు. 36 మంది హెచ్ఐవీతోపాటు టీబీతో ఇబ్బంది పడుతున్నారు. హెచ్ఐవీఉండి యాంటిరిట్రో వైరల్ మందులు(ఎఆర్‌టి) వాడుతున్నవారు 10,786 మంది ఉన్నారు. ఇందులో పెద్దలు 10,353 మంది, పిల్లలు 366 మంది ఉన్నారు. ఏఆర్‌టీ మందులు వాడే వారికి 96 శాతం హెపటైటిస్–బి వ్యాక్సిన్ వేస్తున్నారు. ఏఆర్‌టీ మందులు వాడుతున్న హెచ్ఐవీ గల వారికి క్షయ వాయధి బారిన పడే వారి సంఖ్య గణనీయంగా తగ్గింది. జిల్లాలో అన్ని పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల్లో (72) హెచ్ఐవీ పరీక్షలు పూర్తి స్థాయిలో ఉచితంగా చేస్తున్నారు. పరీక్షలకు కావల్సిన అన్ని కిట్లుసిద్ధంగా ఉన్నాయని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు.

ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల వివరాలు

ఆనందపురంలో	: 202 మంది
భీమిలిలో	: 363 మంది
గాజువాకలో	: 1884 మంది
పద్మనాభంలో	: 88 మంది
పెదగంట్యాడలో	: 373 మంది
పెందుర్తిలో	: 740 మంది
విశాఖ రూరల్‌లో	: 806 మంది
విశాఖ అర్బన్‌లో	: 5224

నేడు ర్యాలీ

ప్రపంచ ఎయిడ్స్ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం విశాఖలో అవగాహన ర్యాలీ నిర్వహించనున్నారు. ఉదయం పది గంటలకు కలెక్టర్ కార్యాలయం నుంచి జిల్లా పరిషత్ వరకు ర్యాలీ నిర్వహించనున్నారు. అనంతరం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో నిర్వహించే సమావేశానికి కలెక్టర్ డాక్టర్ ఏ.మల్లికార్జున హాజరుకానున్నారు. ఆంధ్రప్రదేశ్‌లో ఎయిడ్స్ వ్యాధిగ్రస్తుల్లో విశాఖ జిల్లా ఆరో స్థానంలో ఉందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డాక్టర్ పి.జగదీశ్వరరావు తెలిపారు.

18 ఆటోలపై కేసుల నమోదు

గోపాలపట్నం: స్కూల్ ఆటోలపై రవాణా శాఖ అధికారుల తనిఖీలు కొనసాగుతున్నాయి. నిబంధనలకు విరుద్ధంగా నడుపుతున్న ఆటోలపై కేసులు నమోదు చేస్తున్నారు. అందులో భాగంగా గురువారం ఎన్ఏడీ, దువ్వాడ ప్రాంతాల్లో తనిఖీలు నిర్వహించి 18 ఆటోలపై కేసులు నమోదు చేశారు. ఈ నెల 1 నుంచి ఇప్పటి వరకు నగరంలో పలు చోట్ల చేపట్టిన ప్రత్యేక డ్రైవ్‌లో 169 ఆటోలపై కేసులు నమోదు చేసినట్టు ఉపరవాణా కమిషనర్ రాజారత్నం తెలిపారు. తనిఖీల్లో మోటారు వాహన తనిఖీ అధికారులు బుచ్చిరాజు, హరిప్రసాద్, బాలిజీ రావు, సుమన్ కుమార్, శిరీషా, శిరీషాదేవి సిబ్బంది పాల్గొన్నారు.

గృహిణులకు స్పోకెన్ ఇంగ్లిష్‌లో ఉచిత శిక్షణ

సీతంపేట: గృహిణులకు స్పోకెన్ ఇంగ్లిష్‌లో రెండు నెలల పాటు ఉచిత శిక్షణ ఇవ్వనున్నట్లు గృహిణి స్పోకెన్ ఇంగ్లిష్ స్వచ్ఛంద సేవా సంస్థ వ్యవస్థాపకుడు దామోదర మనోహర్ ఒక ప్రకటనలో తెలిపారు. రామాటాకీస్ సమీపంలో కెనరా బ్యాంకు ఎదురుగా శ్రీకృష్ణ ట్రావెల్స్ మేడ మీద ఉన్న సంస్థ కార్యాలయంలో ఈనెల 4 నుంచి ఫిబ్రవరి 4 వరకు ఉదయం 10 నుంచి 11.30 గంటల వరకు తరగతులు జరుగుతాయని పేర్కొన్నారు. ఆసక్తి గల గృహిణులు ఇనిస్టిట్యూట్‌కి వచ్చి పేర్లు నమోదు చేసుకోవాలని కోరారు. మరిన్ని వివరాలకు 8019388999 నంబరుకు సంప్రదించాలన్నారు.

వైఎస్సార్‌సీపీలో టీడీపీ, జనసేన నాయకుల చేరిక

తగరపువలస: జీవీఎంసీ రెండో వార్డు నమ్మివానిపేటకు చెందిన టీడీపీ, జనసేన నాయకులు ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు సమక్షంలో వైఎస్సార్ సీపీలో చేరారు. ఇరు పార్టీల నాయకులు నమ్మి సత్యారావు, అప్పలనాయుడు, రాజు, శ్రీరామ్, వెంకట సురేష్, సింహాచలం, గురుమూర్తి, మోహన్, రామునాయుడుకు కండువాలు వేసి పార్టీలోకి ఆయన ఆహ్వానించారు. ఆంధ్రప్రదేశ్‌కె జగనే ఎందుకు కావాలి కార్యక్రమంలో భాగంగా వీరు జిల్లా క్వారీ లారీ యజమానుల సంఘం మాజీ అధ్యక్షుడు నమ్మి మాధవ, వైఎస్సార్ సీపీ విద్యార్థి విభాగం జిల్లా అధ్యక్షుడు నమ్మి లక్ష్మణ ఆధ్వర్యంలో పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు మాట్లాడుతూ సచివాలయ పాలన, వలంటీర్ వ్యవస్థ ద్వారా సంక్షేమ పాలన కోసం మళ్లీ ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని గెలిపించుకోవాలన్నారు. ఈ సందర్భంగా వైఎస్సార్‌సీపీ జెండాను ఎగురవేసి, సంక్షేమ పథకాల ఫ్లెక్సీని ఆవిష్కరించారు. కార్యక్రమంలో భీమిలి ఏఎంసీ చైర్మన్ ఎలమంచిలి సూర్యనారాయణ, వార్డు ఇన్‌చార్జి ఎస్.కరుణాకరరెడ్డి, వార్డు అధ్యక్షుడు చిల్ల భాస్కరరెడ్డి, జిల్లా కార్యదర్శి జీరు వెంకటరెడ్డి, పీతల వెంకట అప్పారావు, చిప్పాడ వెంకటేష్, సరగడ నాగిరెడ్డి, చిల్ల సూర్యనారాయణరెడ్డి, చేట్ల నరసింగరెడ్డి, చిల్ల ప్రమీల, జీరు పద్మ, చేట్ల అప్పలసూరమ్మ తదితరులు పాల్గొన్నారు.


వైఎస్సార్‌సీపీలో చేరిన టీడీపీ, జనసేన నాయకులతో ఎమ్మెల్యే ముత్తంశెట్టి శ్రీనివాసరావు

స్కై మార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపిక

ఆనందపురం: మండలంలోని శొంఠ్యాం ఉన్నత పాఠశాలలో స్కైమార్షల్ ఆర్ట్స్ రాష్ట్ర స్థాయి పోటీలకు గురువారం ఎంపిక కార్యక్రమం జరిగింది. అండర్–14, 17, 19 విభాగాలలో పోటీలు నిర్వహించగా విశాఖ, అల్లూరి సీతారామరాజు, అనకాపల్లి జిల్లాల నుంచి 210 మంది క్రీడాకారులు హాజరయ్యారు. వారిలో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన క్రీడాకారులను ఎంపిక చేయగా వారు ఈ నెల 11,12 తేదీల్లో పాడేరులో జరగనున్న రాష్ట్ర స్థాయి పోటీల్లో పాల్గొననున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన వారితో పాటు గోవాలో జరిగిన 37 నేషనల్ గేమ్‌లో రాష్ట్రం నుంచి పాల్గొన్న పోతిన ప్రవీణ్, జాతీయ స్థాయి బేస్‌బాల్ పోటీలకు ఎంపికైన రామవరం క్రీడాకారిణి యర్ర సిరి, రన్నింగ్‌లో సిల్వర్ మెడల్ సాధించిన శొంఠ్యాం క్రీడాకారిణి కె.ఉదయశ్రీని నాయకులు, ఉపాధ్యాయులు అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ పంచాయతీ రాజ్ విభాగం జిల్లా అధ్యక్షుడు లెంక రాంబాబు, మండల పార్టీ అధ్యక్షుడు బంక సత్యం, వర్కింగ్ ప్రెసిడెంట్ మజ్జి వెంకటరావు, సీనియర్ నాయకుడు కాకర్లపూడి శ్రీకాంత్‌రాజు, వైస్ ఎంపీపీ పాండ్రింకి శ్రీను, మార్షల్ ఆర్ట్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు ఎ.అప్పలరాము, టీమ్ మేనేజర్ గవర ఈశ్వర రావు, గుడిలోవ దేవస్థానం చైర్మన్ కోరాడ గిరిరాజు, కోరాడ వెంకటరమణారావు, గొలగాని కృష్ణ, గొలజాన రవి, షిణగం రాంబాబు, కోళ్ల అప్పలస్వామి పాల్గొన్నారు.


విద్యార్థులను అభినందిస్తున్న నాయకులు

జాలారిపేటలో అగ్నిప్రమాదం

- బడ్డీలు, వలలు దగ్ధం
- సంఘటన స్థలాన్ని పరిశీలించిన సీపీ రవిశంకర్

అల్లిపురం: బీచ్‌రోడ్డు జాలారిపేట వద్ద అగ్నిప్రమాదం చోటుచేసుకుంది. గురువారం సాయంత్రం 6 గంటల ప్రాంతంలో జాలారిపేట వద్ద వలలు, వేట పరికరాలు భద్రపరచుకున్న బడ్డీల్లో మంటలు చెలరేగాయి. బడ్డీల్లో వలలు ఉండటంతో మంటలు మరింత పెరగటంతో వన్‌టౌన్ పోలీసులకు, అగ్నిమాపక కేంద్రానికి స్థానికులు సమాచారం అందజేశారు. దీంతో సూర్యాబాగ్ అగ్నిమాపక కేంద్ర నుంచి ఫైర్ ఇంజన్‌లు సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపుచేశాయి. వాటిలో మూడు బడ్డీలు పూర్తిగాను, మరి కొన్ని పాక్షికంగా కాలిపోయినట్లు సమాచారం. సంఘటన స్థలాన్ని నగర పోలీస్ కమిషనర్ డాక్టర్ రవిశంకర్ సందర్శించారు. ఆస్తినష్టం అంచనా వేయాల్సి ఉందని ఆయన తెలిపారు. ప్రమాదానికి కారణం తెలియాల్సి ఉందన్నారు. దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు. ఈ సందర్భంగా దగ్గరలో గల పోలీస్ ఔట్‌పోస్టు సిబ్బందిపై సీపీ ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రమాదం జరిగిన వెంటనే స్పందించక పోవడంపై అసంతృప్తి వ్యక్తం చేశారు.


వన్‌టౌన్ సీఐని వివరాలు అడిగి తెలుసుకుంటున్న సీపీ రవిశంకర్


ఆహుతవుతున్న బడ్డీలు

'ఈఎన్‌టీ'లో కాక్లియర్ ఇన్‌ప్లాంట్ సర్జరీలు ప్రారంభం

- వినికిడి లోపం కలిగిన చిన్నారులకు వరం
- ఆరోగ్యశ్రీలో ఉచితంగా రూ.7 లక్షలు విలువైన చికిత్స

ఏయూక్యాంపస్: పుట్టుకతో చెవుడు, మూగతో జన్మించిన చిన్నారికి కొత్త జీవితాన్ని అందించారు. ప్రభుత్వ చెవి ముక్కు గొంతు ఆస్పత్రిలో కాక్లియర్ ఇన్‌ప్లాంట్ సర్జరీలను పునఃప్రారంభించారు. అమలాపురం కొమరగిరికి చెందిన కె.దివ్య వెంకట సత్యకు బుధవారం కాక్లియర్ ఇన్‌ప్లాంట్ సర్జరీని విజయవంతంగా పూర్తి చేసినట్లు ఆస్పత్రి సూపరింటిండెంట్ డాక్టర్ జి.హరికృష్ణ గురువారం మీడియాకు వెల్లడించారు. ఆరోగ్య శ్రీ పథకంలో భాగంగా చిన్నారికి రూ.7 లక్షలు విలువైన ఆ ఆపరేషన్ చేసి కాక్లియర్ ఇన్‌ప్లాంట్ చేశామన్నారు. దీనికి అవసరమైన కాక్లియర్ పరికరాలను సైతం ప్రభుత్వమే నేరుగా సరఫరా చేస్తోందన్నారు. త్వరలో మరో చిన్నారికి సైతం ఇదే విధమైన ఆపరేషన్ చేయనున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు తమ ఆస్పత్రిలో 65 మందికి ఈ విధమైన ఆపరేషన్లు చేసినట్టు వెల్లడించారు. పుట్టుకతో చెవుడు, మూగతో జన్మించిన వారికి ఈ చికిత్స వల్ల వినిపించడం జరుగుతుందన్నారు. వీరికి ప్రత్యేక శిక్షణ అందించి మాట్లాడటం నేర్పుతామన్నారు. చిన్నారులు కొత్త జీవితం ఆరంభించడానికి కాక్లియర్ ఇన్‌ప్లాంటేషన్ ఎంతో దోహదపడుతుందన్నారు. ఇటువంటి సమస్యతో వచ్చిన చిన్నారులను ఆస్పత్రిలో పరీక్షించి అవసరమైనవారికి కాక్లియర్ సర్జరీలు చేసి ఇన్‌ప్లాంట్ చేస్తున్నామన్నారు. అనంతరం వీరికి నాలుగు దశల్లో ఆడియో, వెర్బల్ థెరపీలో శిక్షణ అందిస్తామన్నారు. ఒక ప్రణాళికాయుతమైన వ్యవస్థ తమ ఆస్పత్రిలో ఉందన్నారు. నిపుణులైన, సుశిక్షితులైన వైద్యబృందం చిన్నారులకు పూర్తి స్థాయిలో సేవలను అందిస్తుందన్నారు.


కాక్లియర్ ఇన్‌ప్లాంట్ చేసిన చిన్నారితో వైద్య బృందం

ప్రభుత్వమే సరఫరా చేస్తోంది

ఎంతో ఖర్చుతో కూడుకున్న ఈ చికిత్సకు అవసరమైన కాక్లియర్ ఇన్‌ప్లాంట్ పరికరాలను రాష్ట్ర ప్రభుత్వం నేరుగా కొనుగోలు చేసి అవసరమైన ఆస్పత్రులకు సరఫరా చేస్తోంది. గతంలో ముందుగా కొనుగోలు చేసి తరువాత బిల్లులు పెట్టుకునే వ్యవస్థ ఉండేది. దీనిని మార్పు చేస్తూ ప్రభుత్వం ముందుగానే కొనుగోలు చేసి పరికరాలను అందిస్తోంది.

పలు ప్రత్యేక రైళ్లు

తాటిచెట్లపాలెం: ప్రయాణికుల సౌకర్యార్థం రద్దీ మార్గాల్లో వయా దువ్వాడ మీదుగా పలు ప్రత్యేక రైళ్లు నడుపుతున్నట్లు వాల్తేర్ డివిజన్ సీనియర్ డీసీఎం త్రిపాఠి ప్రకటనలో తెలిపారు.

- ఎంజీఆర్ చెన్నై సెంట్రల్–భువనేశ్వర్(06073) స్పెషల్ రైలు చెన్నై సెంట్రల్‌లో ఈ నెల 4,11,18, 25వ తేదీల్లో (సోమవారం) రాత్రి 11.45 గంటలకు బయల్దేరి మరుసటిరోజు ఉదయం 11.15 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 11.20గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 6.30 గంటలకు భువనేశ్వర్ చేరుకుంటుంది. తిరుగు ప్రయాణంలో భువనేశ్వర్–చెన్నై సెంట్రల్ (06074) స్పెషల్ భువనేశ్వర్‌లో ఈనెల 5,12,19,26 తేదీల్లో (మంగళవారం) రాత్రి 9 గంటలకు బయల్దేరి తెల్లవారు 3.45 గంటలకు దువ్వాడ చేరుకుని, అక్కడ నుంచి 3.50 గంటలకు బయల్దేరి అదేరోజు సాయంత్రం 3 గంటలకు చెన్నై సెంట్రల్ చేరుకుంటుంది.
- సంబల్‌పూర్–కోయంబత్తూర్(08311) వీక్లీ స్పెషల్ ఎక్స్‌ప్రెస్ ప్రతీ బుధవారాలలో సంబల్‌పూర్‌లో ఉదయం 10.55 గంటలకు బయల్దేరి అదేరోజు రాత్రి 8.43 గంటలకు దువ్వాడ చేరకుంటుంది. అక్కడ నుంచి 8.45 గంటలకు బయల్దేరి మరుసటిరోజు గురువారం రాత్రి 9.50 గంటలకు ఈరోడ్‌కు చేరుకుంటుంది. ఈ రైలు ఈనెల 6వ తేదీ నుంచి ఫిబ్రవరి 28వ తేదీ వరకు నడుస్తుంది. తిరుగు ప్రయాణంలో కోయంబత్తూర్–ఈరోడ్(08312) వీక్లీ స్పెషల్ ఈరోడ్‌లో ప్రతీ శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు బయల్దేరి మరుసటిరోజు శనివారం మధ్యాహ్నం 12.08 గంటలకు దువ్వాడ చేరుకుంటుంది. అక్కడ నుంచి 12.10 గంటలకు బయల్దేరి శనివారం రాత్రి 9.15 గంటలకు సంబల్‌పూర్ చేరుకుంటుంది. ఈ రైలు ఈనెల 8వ తేదీ నుంచి మార్చి 1వ తేదీ వరకు నడుస్తుంది.

మహారాష్ట్ర టూరిజం రోడ్‌షోకు స్పందన

మద్రిపాలెం: మహారాష్ట్ర పర్యాటకశాఖ నిర్వహిస్తున్న టూరిజం ట్రావెల్ అండ్ ట్రేడ్ రోడ్‌షోలకు మంచి స్పందన లభిస్తోందని ఆ శాఖ డెప్యూటీ డైరెక్టర్ మధుమిత సర్‌దేశాయ్ వెల్లడించారు. మద్రిపాలెంలో గల హోటల్ మేరియట్‌లో గురువారం జరిగిన రోడ్‌షోలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలోని 8 నగరాలలో రోడ్‌షోలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. మహారాష్ట్రలో అంతర్రాష్ట్ర ప్రయాణాలు, పర్యాటకాన్ని ప్రోత్సహించడానికి కృషి చేస్తున్నామన్నారు. విశాఖలో కూడా తమ రోడ్‌షోలకు మంచి స్పందన రావడం సంతోషంగా ఉందన్నారు. తమ రాష్ట్రంలోని జ్యోతిర్లింగాలు, పండర్‌పూర్, కొల్హాపూర్ వంటి పుణ్యక్షేత్రాలకు భక్తులు అధికసంఖ్యలో వస్తారని తెలిపారు. మహారాష్ట్ర అందించే అపారమైన టూరిజం, ట్రావెల్, టూరిజం ల్యాండ్‌స్కేప్‌ను తెలియజేయడానికి వన్‌స్టాప్ షాప్‌గా ఉంటాయన్నారు. చారిత్రక వారసత్వం, బీచ్‌లు, మతపరమైన విహారాలు, హిల్‌స్టేషన్లు, వన్యప్రాణులు, సాహస క్రీడలు, రుచికరమైన వంటకాలు, సాంస్కృతిక ఉత్సవాలు, రవాణా కనెక్టివిటీతో మహారాష్ట్ర దేశంలోనే ప్రముఖ పర్యాటక ప్రదేశాలలో ఒకటిగా పేరుగాంచిందని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో విశాఖలోని టూర్–ట్రావెల్‌రంగ ప్రముఖులు పాల్గొన్నారు.


జ్యోతి వెలిగించి రోడ్‌షో ప్రారంభిస్తున్న మహారాష్ట్ర పర్యాటకశాఖ డీడీ మధుమిత సర్‌దేశాయ్

బీచ్‌రోడ్డులో పరిశుభ్రతా పనులు చేపట్టండి

దాబాగార్డెన్స్: బీచ్‌రోడ్డులో ఈ నెల 4న నిర్వహించనున్న నేవీ డే వేడుకల్లో భాగంగా అవసరమైన విద్యుత్ దీపాలు, పరిశుభ్రత పనులు చేపట్టాలని జీవీఎంసీ కమిషనర్ సాయికాంత్‌వర్మ అధికారులను ఆదేశించారు. ఆర్కే బీచ్‌లో నేవీ డే ఉత్సవాల ఏర్పాట్లను కమిషనర్ గురువారం అధికారులతో కలిసి పరిశీలించారు. నేవీ డే ఉత్సవాలకు రానున్న సందర్శకుల వాహనాల పార్కింగ్‌కు వీలుగా దసపల్లా గ్రౌండ్, ఏపీఐఐసీ గ్రౌండ్, విశ్వప్రియ ఫంక్షన్ హాల్, ఏయూ హైస్కూల్ వద్ద భవన నిర్మాణ వ్యర్థాలు తొలగించి పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని, తాత్కాలికంగా విద్యుత్ దీపాలు ఏర్పాటు చేయాలన్నారు. నౌరోజీరోడ్డులో విద్యుత్ అలంకరణ పనులు చేపట్టాలన్నారు. బీచ్‌రోడ్డులో ఏర్పాటు చేసిన ఎంక్లోజర్స్ వద్ద తాగునీరు, టాయ్‌లెట్లను, అందమైన మొక్కలు ఏర్పాటు చేయడానికి ఒక లేఅవుట్ మ్యాప్ సిద్ధం చేయమని సీసీపీ సురేష్‌ను ఆదేశించారు. రోడ్లలో చిన్న చిన్న పాత్‌హోల్స్‌ను పూడ్చి వేయాలని చీఫ్ ఇంజనీర్ రవికృష్ణరాజును, రోడ్లలో ఎక్కడా వ్యర్థాలు లేకుండా పరిశుభ్ర పనులు చేపట్టాలని సీఎంఓహెచ్ డాక్టర్ నరేష్‌కుమార్‌ను ఆదేశించారు. అదనపు కమిషనర్ డాక్టర్ వై.శ్రీనివాసరావు, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ రత్నాకరెడ్డి, ఏసీపీలు రఘునాథ్, వినయ్‌కుమార్, ఏఎంవోహెచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.


అధికారులతో మాట్లాడుతున్న కమిషనర్ సాయికాంత్‌వర్మ

సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకం

బీచ్‌రోడ్డు: ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమని జిల్లా రెవెన్యూ అధికారి కె.మోహన్ కుమార్ అన్నారు. గురువారం వీఎంఆర్డీఏ చిల్డ్రన్ ఎరీనాలో ఎన్నికల ప్రక్రియపై అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల ప్రక్రియపై అధికారులకు పూర్తిగా అవగాహన ఉండాలన్నారు. ఓటు వేయడానికి వచ్చే ఓటర్లకు స్వేచ్ఛా వాతావరణ కల్పించాలన్నారు. రూట్ మ్యాప్, సెక్టార్ మ్యాప్ సంబంధిత తహసీల్దార్‌తో సంప్రదించి తయారు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో సెక్టోరల్ అధికారులు, పోలీసు అధికారులు పాల్గొన్నారు.

జాతీయ స్థాయి పోటీలకు భరద్వాజ్

దొండపర్తి: జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ జాతీయ స్థాయి పోటీలకు ప్రకాశరావుపేట జీవీఎంసీ హైస్కూల్ విద్యార్థి రెడ్డి భరద్వాజ్ ఎంపికయ్యారు. విజయవాడలో జరిగిన 31వ జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ రాష్ట్ర స్థాయి పోటీల్లో 26 జిల్లాల నుంచి సమర్పించిన 182 ప్రాజెక్టులు 17 జాతీయ స్థాయి పోటీలకు ఎంపిక చేశారు. ఇందులో భరద్వాజ్ తయారు చేసిన 'విద్యుద్విశ్లేషణ ప్రక్రియ ద్వారా ఆక్సిజన్ తయారీ' ప్రాజెక్టు కూడా ఎంపికైంది. ఆస్పత్రిలో ఆక్సిజన్ సరఫరా పెంచేందుకు సహజ వనరులైన సూర్యుని ద్వారా వచ్చే సోలార్ ఎనర్జీని వినియోగించి నీటిలో ఉన్న ఆక్సిజన్‌ను విద్యుద్విశ్లేషణ ప్రక్రియ ద్వారా వేరుచేసి సిలిండర్‌లో నింపి బాధితుడికి సరిపడ ఆక్సిజన్ అందించడం ఈ ప్రాజెక్టు ముఖ్య ఉద్దేశం. ఈ ప్రాజెక్టుకు గైడ్ టీచర్‌గా జి.వెంకటలక్ష్మి వ్యవహరించారు. సహ విద్యార్థి చిట్టూరి జస్వంత్ ప్రాజెక్టు రూపకల్పనలో సహకారం అందించాడు. త్వరలో జరగనున్న జాతీయ బాలల సైన్స్ కాంగ్రెస్ పోటీల్లో రెడ్డి భరద్వాజ్ పాల్గొంటున్నట్లు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర శాస్త్ర సాంకేతిక మండలి జిల్లా సమన్వయకర్త పి.రాజారావు తెలిపారు. ఈ ఘనత సాధించిన రెడ్డి భరద్వాజ్‌కు, గైడ్‌తో పాటు పాఠశాల సిబ్బందిని, హెచ్ఎంను జిల్లా విద్యాశాఖాధికారిణి ఎల్.చంద్రకళ, ఆప్‌కోస్ట్ అకడమిక్ సమన్వయకర్త బి.ఎస్.మూర్తి అభినందించారు.


అవార్డు అందుకుంటున్న విద్యార్థి రెడ్డి భరద్వాజ్

సాక్షి ఉద్యోగ అవకాశాలు

WANTED

Society for Social Transformation, NGO Wanted Counsellors/ Trainers for its CFL Project of DEAF-RBI & UBI & SBI at Narsipatnam, Makavarapalem, Kasimkota, Dumbriguda, Chintapalli, Koyyuru, Anandhapuram, Gopalapatnam, Maharanipeta Mandal HQs of Anakapalli, ASR and Vishakapatnam Districts. Locals and nearby Mandal Candidates only need to apply.
Salary is Rs.17,000 pm including travel.
Degree with Computer Knowledge and Training experience required. Selected Trainer needs to mobilise women/youth/farmers etc. & Conduct Trainings and liaison with Banks & Government offices.
Send your CV to sstcfldcvisakapatnam@gmail.com by 8th December 2023. Shortlisted candidates will be called for interview. Don't believe mediators.
V.Anjaneyulu, Project Director, SST NGO
Contact District Coordinator: 85004 46522

సాక్షి క్లాసిఫైడ్స్

Education

నర్సింగ్ అడ్మిషన్లు జరుగుచున్నవి
■ Manisha of Nursing, Vizag అడ్మిషన్లు, GNM, B.Sc నర్సింగ్, PB B.Sc నర్సింగ్, M.Sc నర్సింగ్, GNM కి MEC, CEC అర్హత, Bi.P.C కి B.Sc నర్సింగ్, అడ్మిషన్లు జరుగుచున్నవి. ✆ 92466 75657 [V- 796954]

Real Estate

FLAT FOR SALE
■ పెందుర్తి ప్రశాంతినగర్ 2BHK Flats రూ. 23 & 25 లక్షలకే లభ్యం. కార్ పార్కింగ్, లిఫ్ట్, మెయిన్ రోడ్డుకు 300 మీ॥ దూరంలో. ఫోన్ : 80194 78868 [V-11361]

LEASE
■ 400 గజాలులో సుజాతనగర్‌లో షెడ్ కలిగి క్లౌడ్ కిచెన్ / క్యాటరింగ్ అనువైన సామగ్రితో లీజుకు ఇవ్వబడును. మరియు గోడౌన్ లీజుకు ఇవ్వబడును. ఫోన్: 63035 89284, 80190 01155 [V- 1269]

PLOT FOR SALE
■ వైజాగ్ - కొత్తవలసకు దగ్గరలో వేపాడ దగ్గర 100 గం॥లు ఇంటి స్థలం కేవలం రూ. 2,60,000/- (Fixed Price) మాత్రమే. ఫోన్: 88855 74666, 99850 55770 [V-2270]

Services

BUSINESS OFFER
■ కంపెనీ అన్ని రకాల బిజినెస్ ప్రొడక్ట్స్ ... DMA Welcome, Salary + కమీషన్ ఆఫీసు ఖర్చులు. ✆ 9311685170. [T-1258784]

GOLD LOANS
■ లోకేష్ గోల్డ్ లోన్స్ :- బ్యాంక్/ప్రైవేట్ తాకట్టులో ఉన్న బంగారాన్ని విడిపించి ఆదే రోజు మార్కెట్ రేటుకు కొనబడును. సంప్ర :- 98484 88068/ 77992 23300 [V- 11342]

OLD AGE HOME
■ వృద్ధులకు మంచాన ఉన్నవారికి ఆహ్లాదకర వాతావరణంలో 8 వేలకే షేరింగ్ రూమ్ డాక్టర్లు, నర్స్ 24 గం॥ మీ ఇంటి వద్దకే సేవలు. @ పంజాబ్ హోటల్ జం॥ హైవే ప్రక్కన. ఫోన్: 63046 41223 [V- 676]

SEPTIC TANK CLEAN
■ నాయుడు GVMC సెప్టిక్ క్లీనింగ్ హైటెక్ మిషన్‌తో ఐరుగుపొరుగు వారికి ఎటువంటి దుర్వాసన లేకుండా అతి తక్కువ ఖర్చుతో 5 ని॥ల్లో క్లీన్ చేయబడును. ఫోన్ : 90009 29977, 90009 93838 [V-2274]

T.V. REPAIR
■ SVS TV రిపేర్స్ : 83677 16961 LED, LCD, A/C, వాషింగ్ మిషన్స్, ఫ్రిజ్, మైక్రోఓవెన్, మీ ఇంటి వద్దనే స్పాట్ రిపేర్ చేయబడును. 25 సం॥ Ex, 5 సం॥ వారంటీ కలదు. [V-797068]

Wanted
■ మా ఆఫీసు న్యూ ఫ్రాంచైజీ ద్వారా మీ ఖాళీ సమయంలో పార్ట్ టైమ్ / ఫుల్ టైమ్ గా వర్క్ చేస్తూ 15వేలు ఆపైన సంపాదించే అవకాశం. సంప్ర॥ 9177736926. [M-1221927]
■ వైజాగ్‌లో మా సంస్థ నందు పనిచేయుటకు Telecallers కావలెను. వయస్సు : 18–25, జీతం : 10,000/- to 15,000/-, బ్యాచిలర్ డిగ్రీ. ఫోన్: 99499 04532, 97051 94330 [V-26458]
■ సెక్యూరిటీగార్డులు కావలెను : 30 రోజులు పనిచేయుటకు రూ.500/-. గాజువాక / అనకాపల్లి ఏరియాలో పనిచేయుటకు. సంప్ర: 81795 52684, 99666 82926 [V-2914]
■ వైజాగ్‌లో గల ప్రముఖ షిప్పింగ్ కంపెనీలో పనిచేయుటకు 18-35 వయస్సు గల యువతీ, యువకులు కావలెను. జీతం : 12000/- to 18,000/- + ఫుడ్, రూమ్. ఫోన్: 97051 94330, 99499 04532 [V-26456]
■ సెక్యూరిటీ గార్డులు, హౌస్ కీపింగ్, ఫీల్డ్ ఆఫీసర్లు, ఫోర్క్‌లిఫ్ట్ ఆపరేటర్లు, అకౌంటెంట్స్, సేల్స్, మార్కెటింగ్ వారు కావలెను. ఉద్యోగ వివరాలకి RSR Jobs APP లో చూడండి. ఫోన్: 77029 59468, 87904 11889 [V- 1267]
■ ప్రముఖ బ్యూటీ సెలూన్ నందు పనిచేయుటకు 30 సంవత్సరాల లోపు ఫిమేల్ హెల్పర్స్ కావలెను. Qlf : Inter, Salary : 18,000/- అనుభవం అవసరం లేదు. ఫోన్: 74162 98337 [V-797394]
■ వైజాగ్ మద్దిలపాలెం ఏరియాలో పనిచేయుటకు హౌస్‌కీపింగ్ లేడి కావలెను. శాలరీ PF & ESI కటింగ్ పోను 14,500/-, 12 గం॥ డ్యూటీ. వ: 45 లోపు. Spot Joining. ✆ 97034 65118 [B-515]
■ హైదరాబాద్‌లోని ఆప్తా హోంకేర్‌లో వృద్ధులను చూసుకోవడానికి 21–45వయసు గల M/F Care Takers కావలెను. జీతం: 18–20వేలు, భోజనం, వసతి, ఇన్సూరెన్స్ కలవు. 9381848549 [G-1608]
■ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్/నర్సులు కావలెను. ఫ్రీ వసతి+భోజనం జీ: 18K ఫోన్: 9640258899/ 9640468899 [H-793657]

రియల్టీ సమాచారం కొరకు లాగాన్ కండి www.sakshi.com

గమనిక
సాక్షి తెలుగు దినపత్రికలో రోజు ప్రచురించే క్లాసిఫైడ్ ప్రకటనలను చదివి, వాటిని నిశితంగా పరిశీలించిన పిదప ప్రతిస్పందించాల్సిందిగా మా పాఠకులను కోరడమైనది. ప్రకటనదారు తెలిపే లేదా క్లెయిమ్ చేసే వాటితో ఈ వార్తా పత్రికకు ఎలాంటి సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్లు ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

ప్రకటన గోరంత! స్పందన కొండంత!! సాక్షి క్లాసిఫైడ్స్ ఐటిఐజంక్షన్, అక్కయ్యపాలెం, విశాఖపట్నం-16.
మురళీనగర్, మాధవధార : 90101 33346
NAD, కంచరపాలెం : 90108 10033
గోపాలపట్నం, పెందుర్తి : 70759 89701
సీతమ్మధార, ద్వారకానగర్ : 90100 55116
దాబాగార్డెన్స్, జగదాంబ, MVP కాలనీ, మద్దిలపాలెం, గాజువాక : 90101 96663, 97059 33394
విశాఖపట్నం, అనకాపల్లి + అల్లూరి జిల్లా నాలుగు లైన్లు రూ.475/- అదనపు లైను రూ.100/- + 5% జి.ఎస్.టి. అదనం